జై తెలంగాణ

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

రాష్ట్ర ఏర్పాటుకు పదేళ్లు.. వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు కూకట్‌పల్లి నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో ఆదివారం కనుల పండువగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో జాతీయ జెండాలు ఎగరవేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయిన సందర్భంగా మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావంలో సోనియాగాంధీ, సుష్మ స్వరాజ్‌ల పాత్ర ఎంతో ఉందన్నారు. అదే విధంగా తెలంగాణ కోసం అమరులైన వారికి నివాళులర్పించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మూసాపేట కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్



తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కూకట్‌పల్లి పోలీసులు



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబూరావు



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేసిన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, అధికారులు



జగద్గిరిగుట్టలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ శేరిలింగంపల్లి అధ్యక్షుడు శ్యామ్



ఫతేనగర్ డివిజన్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, తదితరులు



పీజేఆర్‌నగర్‌లో జాతీయ జెండా ఎగరవేస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు





కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు



ఆవిర్భావ వేడుకల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు



ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



జాతీయ జెండా ఎగరవేసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, నాయకులు



ఈస్ట్ కాలనీలో జరిగిన వేడుకల్లో కాలనీ ప్రెసిడెంట్ లయన్ అన్నెం కోటి రెడ్డి



హస్మత్‌పేట చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించిన టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, కనకరాజు యాదవ్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుడిని సన్మానిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు



బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శిరీష బాబూరావు తదితరులు



కూకట్‌పల్లి మండల సీపీఐ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కార్యదర్శి జి. కృష్ణ తదితరులు



వివేకానందనగర్‌లోని న్యూ ఎరా పాఠశాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయినీలు



మూసాపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న తూము శ్రావణ్‌కుమార్ తదితరులు



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న హైదర్‌నగర్ రవీంద్ర భారతి స్కూల్ ఉపాధ్యాయులు



ఆంజనేయనగర్ చౌరస్తాలో చున్నూ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



వేడుకల్లో పాల్గొన్న రెయిన్‌బో విస్టాస్ వాసులు



రక్షాపుల్లర్స్ కాలనీలో జరిగిన వేడుకల్లో వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు



కేపీహెచ్‌బీలో జరిగిన వేడుకల్లో కేపీహెచ్‌బీ కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి తదితరులు

నేటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 5,106 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరి కోసం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈఓ విజయకుమారి తెలిపారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా 23 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లతో సహా డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, నాలుగు బృందాల ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను నియమించామన్నారు. సోమవారం నుంచి 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు.

అగ్రి ప్రొఫెషనల్స్ సమావేశం

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ అగ్రి ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం మేడ్చల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ మున్సిపాలిటీతో పాటు మండలానికి చెందిన అగ్రి ప్రొఫెషనల్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో వారి సమస్యలు, కమిటీ అభివృద్ధిపై చర్చించుకున్నారు. కమిటీ సభ్యులకు అన్నివిధాలా అసోసియేషన్ అండగా నిలుస్తుందని అధ్యక్షుడు రవి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు సత్తిరెడ్డి, డాక్టర్ కలియుగం, కేవీ రావు, బీమయ్య, రవీంద్ర, దాసు, సభ్యులు పాల్గొన్నారు.

'టీహబ్'లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వార్షికోత్సవ వేడుకలు, టీహబ్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీహబ్ సీఈఓ ఎం. శ్రీనివాసరావు టీహబ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. గత పదేళ్లలో తెలంగాణ అవకాశాల కేంద్రంగా రూపాంతరం చెందడానికి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక కేంద్రంగా మా రిందన్నారు. గతంలోనే కాకుండా భవిష్యత్తులో కూడా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, సాంకేతిక, ఆర్థిక అభివృద్ధికి ఒక కేంద్రంగా మారడం ఖా యమన్నారు. టీహబ్ నిరంతరం నూతన ఆవిష్కరణలు, పురోగతి ద్వారా తెలంగాణ అభివృద్ధికి దోహదపడేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీహబ్ అధికారులు, ఉద్యోగులు, సి బ్బంది, స్టార్టప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలోనే కొత్త ఒరవడి

అత్యాధునిక మొబైల్ అప్లికేషన్ ప్రారంభించిన ఫ్రాక్‌స్పేస్

రాయదుర్గం: రియల్ ఎస్టేట్ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు ఫ్రాక్‌స్పేస్ శ్రీకారం చుట్టింది. ఆదివారం రాత్రి అత్యాధునిక మొబైల్ అప్లికేషన్‌ను లాంఛనంగా ప్రారంభించింది. హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీ హబ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఫ్రాక్స్‌పేస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫ్రాక్స్‌పేస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఫ్రాక్‌పేస్ యాప్ పారదర్శక ప్లాట్‌ఫామ్‌ను అందించడం ద్వారా రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించడానికి సెట్ చేయబడిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్రాక్స్‌పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 2040 నాటికి ఫ్రాక్స్‌పేస్ సంస్థ మార్కెట్ ట్రీ మిలియన్ డాలర్లు ఉంటుందని భావిస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా దేశంలో 100 శాతం పార దర్శకతతో కూడిన యాప్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. హైదరాబాద్ నగరంలో కూడా ఇలాంటి యాప్‌లు ఎవరూ ఆరంభించలేదని మా భావన అన్నారు. ఏడాది క్రితం ముగ్గురితో ఆరంభించి ప్రస్తుతం 40 మందికి పెంచగలిగామన్నారు. ఈ యాప్‌ను వినియోగించి రియల్ ఎస్టేట్ వ్యవహారాలను పరిశీలించవచ్చన్నారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న మేడ్చల్ జిల్లా

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కలెక్టర్ గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధిలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరుగు పెడుతుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగం విస్తరణలో కూడా ముందున్నామన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ.. సమగ్రాభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ జిల్లా ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల ధరికి చేరేలా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా పురోగాభివృద్ధికి పునరంకితులు కావాలన్నారు. మేడ్చల్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిష్పక్షపతంగా, శాంతియుతంగా నిర్వహించుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషిచేసిన జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సిబ్బందికి, పోలీసు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి అందరం కృషి చేద్దామన్నారు. తెలంగాణ ప్రజలు కలలుగన్న ప్రగతిని సాధించాలన్నారు. దీనికి ముందు కీసరలోని అమరవీరుల స్థూపానికి కలెక్టర్ గౌతమ్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీపీ నిఖిత పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ లైఫ్ సేవలు స్ఫూర్తిదాయకం

నటుడు శ్రీకాంత్

లక్డీకాపూల్: పక్షవాతం, రోడ్డు ప్రమాదాలతో మంచానికే పరిమితమైన వారిని న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ వైద్య సిబ్బంది చిన్న పిల్లల్లా చూసుకుంటున్నారని నటుడు శ్రీకాంత్ అన్నారు.నిర్వాహకులు అంకితభావంతో రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆదివారం జరిగిన కేపీహెచ్‌బీ కాలనీలోని న్యూ లైఫ్ సెంటర్ నాల్గో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. నాకు ఈ సెంటర్ వైద్య సిబ్బందిని చూస్తుంటే దేవతల్లా అనిపించారన్నారు. అంత గొప్ప సేవలు తక్కువ ధరల్లో అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలైఫ్ సెంటర్ ఎండీ రుషిక, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

మోతీనగర్: రక్తదానం ప్రాణదానంతో సమానమని బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. రక్తదానం చేస్తే పునర్జన్మ కల్పించినట్లేనని అన్నారు. అత్యవసర సమయంలో ఉన్నప్పుడు



రక్తదానం చేయటంతో వారి ప్రాణం కాపాడిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ రోణంకి జగన్నాథం, సెక్రటరి ఖలీల్, కోశాధికారి కాసుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: గర్భిణీ సమయంలో పౌష్టికాహారం తీసుకుని, వైద్యుల సూచన మేరకు మందులు వాడితే పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని జేజే ఆసుపత్రి సీఎండీ, ప్రముఖ గైనకాలజిస్ట్ డా. జయంతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మోతీనగర్ శృంగేరి శారద శంకరమఠం మోతీనగర్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జేజే ఆసుపత్రి, సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్, సాయిప్రసాద్ సేవ ట్రస్ట్ మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జయంతిరెడ్డి సుమారు 100 మందికి



మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జయంతిరెడ్డి

వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ మూర్తి డాక్టర్ ఎస్‌వీ. ప్రసాద్, ఎస్ఎస్ భైరెడ్డి, పీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.